www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 4 అక్టోబర్ 2025



కలెక్టర్‌ను కలిసిన 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట

అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయన ఛాంబర్‌లో కార్యాలయంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు విషయాలు కలెక్టర్‌తో చర్చించినట్లు జగన్‌మోహన్‌రాజు తెలిపారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

స్వచ్ఛ గ్రామాల ఏర్పాటే లక్ష్యం : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లాకు రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు రావడం సంతోషకరమని, స్వచ్ఛతను ప్రజలందరూ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో స్వచ్ఛభారత్ దివస్ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంపై కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్వచ్ఛతకు ప్రాముఖ్యతనిస్తూ ప్రతి నెల మూడో శనివారాన్ని స్వచ్ఛత రోజుగా జరుపుకుంటున్నామన్నారు. ఒక్కో నెల ఒక్కొక్క ఇతివృత్తంతో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో సంవత్సరాల నుండి చేపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి నుండి స్వచ్ఛ కార్యక్రమం ఒకరోజు మాత్రమే కాకుండా స్వచ్ఛత పక్షాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలందరూ స్వచ్ఛతను తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. ఒకరోజు శ్రమదానం చేసి నిర్విచేయడం కాకుండా మన జీవితంలోని ప్రతి అంశంలో స్వచ్ఛతను భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమానికి సంబంధించి అవార్డులను ప్రకటించిందని, జిల్లాకు రాష్ట్ర స్థాయిలో రెండు అవార్డులు ఆనందంగా ఉందన్నారు. జిల్లా స్థాయిలో 49 అవార్డులు ప్రకటించామన్నారు. ఈ అవార్డులను ఆరవ తేదీన రాష్ట్ర, జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమాలలో ఇస్తామన్నారు.

గాంధీ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి : మంత్రి

మహాత్మాగాంధీ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహా నాయకుడని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి



మొక్క నాటుతున్న మంత్రి, కలెక్టర్

సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి మంత్రి, కలెక్టర్ నిశాంత్ కుమార్, జెసి ఆదర్శ్ రాజేంద్రన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహా నాయకుడు మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామ స్వరాజ్యమే దేశ అభివృద్ధికి మూల కారణమని మహాత్ముడు చాటాడన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ పాటించిన విలువలు సమాజంలో ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని, సత్యం, అహింసా మార్గాలను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఒ మధుసూదనరావు, ఎఒ నాగభూషణం, కో-ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రామాంజనేయులు, డిటి వంశీ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరుబాట

- కలెక్టరేట్ ఎదుట నిరసనలో పిహెచ్‌సి వైద్యులు

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

తాము ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పోరుబాట పట్టినట్లు ఎపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం నేతలు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట వైద్యులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20, 25 ఏళ్లుగా ఉద్యోగోన్నతులు లేక ఒకే హోదాలో సేవలందిస్తున్న వైద్యాధికారులందరికీ న్యాయం చేయాలని కోరారు. జిఒ నెంబర్ 99ని రద్దు చేయడం ద్వారా ఇన్ సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధరించాలని తెలిపారు. నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న వైద్యులకు 50 శాతం మూలవేతనం గిరిజన భత్యంగా మంజూరు చేయాలని కోరారు. చంద్రన్న సంచార చికిత్స కార్యక్రమానికి హాజరయ్యే వైద్యులకు రూ.5 వేలు భత్యం మంజూరు చేయాలన్నారు. స్థానిక, పట్టణ వైద్యాధికారుల అర్హత సమస్యలతో పాటు దీర్ఘకాలిక సమస్యలు అన్నింటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదన్నారు. ఇతర విభాగాల్లోని



నిరసన తెలుపుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు

ప్రభుత్వ ఉద్యోగుల్లాగే తమకు అన్ని ప్రయోజనాలను కల్పించాలని కోరారు. పరిష్కరించని పక్షంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 4వ తేదీ విజయవాడకు చేరుకొని రిలే నిరాహార దీక్షలను చేపడతా మంటూ హెచ్చరించారు.

రూ.1.75 కోట్ల నకిలీ మద్యం స్వాధీనం

- ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి



పట్టుబడిన మద్యం, నిందితులతో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-ములకలచెరువు

నకిలీ మద్యం స్థావరాన్ని ఎక్సైజ్ పోలీసులు గుట్టురట్టు చేశారు. రూ.1.75 కోట్లు విలువ చేసే నకిలీ మద్యం, వాటిని తయారు చేసే పరికరాలను, 9 మందిని, అమ్మకాలు నిర్వహిస్తున్న ఓ బ్రాందీ షాపు యజమాని, ఓ బెల్ట్‌షాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద గతంలో డాబా నిర్వహించేవారన్నారు. సంవత్సర కాలంగా డాబా సక్రమంగా జరగకపోవడంతో డాబాను బ్రాందీ షాపు గోడౌన్‌కు వాడుకుంటున్నారని తెలిపారు. గోడౌన్‌లో నకిలీ మద్యం తయారు చేస్తూ బ్రాందీషాపులకు సరఫరా జరుపుతూ భారీగా నకిలీ మద్యం అమ్మకాలు జరుపుతున్నట్లు ఎక్సైజ్ శాఖకు సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. ఈ దాడిలో నకిలీ మద్యం తయారు చేస్తున్న తమిళనాడుకు చెందిన నలుగురు, విశాఖపట్నం చెందిన ఒకరు, ఒరిస్సాకు చెందిన ఇద్దరు, నర్సీపట్నంకు చెందిన ఒకరిని అదుపులోకి తీసుకున్నామన్నారు. పిటిఎం మండలంలో నిర్వహిస్తున్న ఆంధ్ర వైన్స్ షాపులు ఈ నకిలీ మద్యం బాటలను గుర్తించడంతో మద్యం షాపు యజమాని, టిడిపి నాయకుడు సురేంద్రనాయుడుని అదుపులోకి తీసుకున్నామన్నారు. గోడౌన్‌లో ఉన్న స్పిరిట్ క్యాన్లు, మిషన్లు, మద్యం బాటళ్లకు అతికిచ్చే లేబుల్ పేపర్లను, నకిలీ మద్యాన్ని సరఫరా చేసే బొలేరో వాహనాన్ని స్వాధీనం చేసుకుమని తెలిపారు. గోడౌను సీజ్ చేశారు. చాలా రోజులుగా ఈ గోడౌన్‌లో నకిలీ మద్యం జరుగుతున్నట్లు తెలిపారు. అనేక బ్రాందీ షాపులకు ఈ నకిలీ మద్యం సరఫరా అవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని మద్యం షాపులను ఈ ప్రాంతంలో సోదాలు నిర్వహించగా, పిటిఎం మండలంలోని ఆంధ్ర వైన్స్ దుకాణంలో నకిలీ మద్యం దొరకడంతో షాపును యజమాని సురేంద్ర నాయుడుని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ములకలచెరువులోని ఓ వైన్‌షాప్ యజమానిని కూడా అదుపులోకి తీసుకుంటున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున జరుగుతున్న నకిలీ మద్యంపై మరిన్ని సోదాలు దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులలో పెద్ద ఎత్తున నకిలీ మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. ప్రభుత్వం స్పందించి నకిలీ మద్యం దారులపై కొరడా ఝులిపించకపోతే మద్యం సేవించే ప్రజలు నష్టాల ఊబిలో కురుకుపోయి ప్రమాదం ఉంది. ఈ దాడులలో అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, ఎఇఎస్ జోగేంద్ర, సిఐలు నీలకంఠేశ్వర్‌రెడ్డి, కిషోర్, జహీర్ అహ్మద్, డిటిఎఫ్ సిఐ ఎల్లయ్య, ఎస్‌ఐలు జబీబుల్లా, సతీష్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆయుధపూజ



ఆయుధపూజలో చేస్తున్న ఎస్‌పి ధీరజ్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విజయదశమిని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా ఆయుధపూజ నిర్వహించారు. ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీసు శాఖలో ప్రతి సంవత్సరం దసరా పండుగ రోజు ఆయుధపూజ నిర్వహించడం సంప్రదాయంగా వస్తుందని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటున్నామని చెప్పారు. సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీస్ విభాగం కృషి చేస్తుందని తెలిపారు. కష్ట సమయాల్లో విజయం సిద్ధించాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు ఎలాంటి అపాయాలు లేకుండా ఆయు రారోగ్యాలతో విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఐశ్వర్యంతో జీవించాలని కోరారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి ఎం.శ్రీనివాసులు, ఎస్‌బిసిఐ రాజా రమేష్, ఆర్‌ఎస్‌ఐ పెద్దయ్య, శ్రీనివాసులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

- ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శామ్యూల్

ప్రజాశక్తి-రాయచోటి

నిరంతరం శ్రమించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేద్దామని పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కె.శామ్యూల్ పేర్కొన్నారు. 2025 డిఎస్‌సి ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లడుతూ మీరు నిరంతరం శ్రమించి ఆయా తరగతులకు సంబంధించిన పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. ఉద్యోగం పొందడానికి క్రమశిక్షణతో ఎంత కష్టపడి ఫలితం సాధించారో, అదే స్థాయిలో కష్టపడి పని చేసి మీ వృత్తిలో మీరు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలన్నారు. భవిష్యత్తులో మీరు మంచి ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకుని మీరు కూడా తోటి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి విద్యార్థుల తల్లిదండ్రులతో భాగస్వాములై ఆయా పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్య వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మిమ్మల్ని మీరు మార్చుకుంటూ ప్రతి విద్యా కార్యక్రమాన్ని విద్యార్థులకు చేరవేసేలా ప్రయత్నించాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయుల కు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం,రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి భానుమూర్తి రాజు, జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

నేడు రాయచోటి మండల సమావేశం

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

రాయచోటి రూరల్ మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ బి.పరిపూర్ణ అరుంధతి తెలిపారు. ఉదయం 10 గంటలకు మండలాధ్యక్షులు పల్లపు రాజమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సభా భవనంలో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో విద్య, వైద్యం, తాగునీరు, వ్యవసాయం,పారిశుధ్యం, రవాణా, రెవెన్యూ, పశు సంవర్ధక తదితర శాఖల ప్రగతిపై చర్చ ఉంటుందని పేర్కొన్నారు. సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల మండల శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

దొంగ ఓట్లపై సంతకాల సేకరణ

ప్రజాశక్తి-రాయచోటి

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన గడప గడపకు ఓట్ చోర్-గద్దె చోడ్ కార్యక్రమం ద్వారా సంతకాల సేకరిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని రాయుడు కాలనీలో పట్టణ అధ్యక్షుడు షేక్ బాబా సర్దార్ గడప గడపకు-సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ రాయుడు కాలనీలో చేపట్టిన ఈ కార్యక్రమానికి స్థానికుల హిందీ పెద్ద ఎత్తున ఆదరణ లభించిందన్నారు. పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం వివిధ రకాలుగా ప్రజల ప్రాథమిక హక్కు ఓటును దొంగలించి దొడ్డదారిన అధికారంలోకి వచ్చిందన్నారు. బిజెపి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితాను తమకు అనుకూలంగా మార్పు చేసుకుని ఓట్ల దొంగతనానికి పాల్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ బిజెపి ప్రభుత్వం అక్రమంగా చేపట్టిన ఓటు చోరీని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలిన్నారు. కార్యక్రమంలో డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ బాష, డిసిసి అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్,ఉపాధ్యక్షుడు దర్బార్ భాష, ఉపాధ్యక్షుడు చెన్నకృష్ణ, మహిళా అధ్యక్షురాలు సృజనరెడ్డి, లక్కిరెడ్డిపల్లి, సుండుపల్లె, చిన్నమండెం మండల అధ్యక్షులు నాగార్జున, సల్మాన్, షబ్బీర్, షేక్ మహబూబ్ అలీ,షేక్ రెహనా, రెడ్డమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-పీలేరు

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు వెదురు కుప్పం మండలం దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం యావత్ సమాజానికే అవమానమని చెప్పారు. కుల మతాల ముసుగులో వివక్ష చూపుతూ దళితులను అంటరానివారుగా చూస్తూ అడుగడుగునా దళితులను అవమానిస్తున్న ఇలాంటి నీచ వ్యక్తులకు పోలీసులు సరైన బుద్ధి చెప్పాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

రైతులు జిఎస్‌టి లబ్ధిని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-గుర్రంకొండ

వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకంపై ఆధారపడిన రైతులందరూ జిఎస్‌టి 2.0 ద్వారా చేకూరే లబ్ధిని వినియోగించుకోవాలని, అన్ని వర్గాల ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకే సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం గుర్రంకొండలోని ఎంపిడిఒ కార్యాలయంలో వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం రంగాలకు సంబంధించిన ఫర్టిలైజర్లు, ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, బయో పెస్టిసైడ్స్, తదితర వస్తువులపై జిఎస్టి 2.0 అమలు అనంతరం రైతులకు చేకూరే లబ్ధిపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందఠరేగా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిఎస్టి 2.0 ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుగా పేర్కొన్నారు. ఒక దేశం ఒక పన్ను అనే సిద్ధాంతంతో రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 2017లో జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తరువాత అతిపెద్ద ఆర్థిక సంస్కరణ జీఎస్టీ 2.0 అని, దీని ద్వారా 99 శాతం వస్తువులకు ధరలు తగ్గుతాయని పేర్కొన్నారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను కట్టే వారే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు బిస్కెట్ నుండి పెద్ద వాహనాల కొనుగోలుదారులు, సేవలు వినియోగించుకునే వారందరూ జిఎస్టి పన్నును కడతారని జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. గతంలో 18 లేదా 12 శాతం జీఎస్టీ ఉన్న వస్తువులకు 5 శాతం లేదా 0 శాతం జీఎస్టీ అమలవుతుందన్నారు. తగ్గిన జీఎస్టీ రేట్ల ద్వారా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 8000 కోట్ల రూపాయలు ఆదాయం తగ్గుతుందని అయితే ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సంస్కరణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతున్న ఈ ఆదాయం ప్రజల చేతుల్లో మిగిలి వారందరికీ లబ్ధి చేకూరనుందని అన్నారు. ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకు నెలరోజులపాటు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని పేర్కొన్నారు. ఒక్కో వారం ఒక్కో ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఈ వారం వ్యవసాయ పరికరాలు ఉద్యాన పంటలకు ఉపయోగించుకునే పరికరాలు, ట్రాక్టర్లు, వంటి వస్తువులపై రైతులకు ఏ విధంగా లబ్ధి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

చేకూరుతుందో తెలియజేయడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. మూడో వారంలో మానవ వనరులకు జీఎస్టీ 2.0 ఏ విధంగా ఉపయోగపడుతుంది నాలుగో వారంలో పర్యాటకం వంటి వాటిపై ఖర్చు పెట్టే వారికి ఏ విధంగా లభించే కోరుతుందో తెలియజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఇంటింటికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నా యన్నారు. వ్యాపారస్తులు నూతన రేట్లకే వస్తువులు, సేవలు అమ్మాలని పాత రేట్లతో అమ్మితే వినియోగదారులు 1915 కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. జీఎస్టీ 2.0 ప్రజలందరూ తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు, ఇతరులకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సందఠరేగా జిల్లా వ్యవసాయ అధికారి, ఉద్యానవన శాఖ అధికారి, సూక్ష్మ నీటిపారుదల శాఖ అధికారి, జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ తదితరులు వారి శాఖలకు సంబంధించి వివిధ రకాల వస్తువులు, సేవలు వినియోగంపై జిఎస్టి 2.0 వల్ల కలిగే లబ్ధిని ప్రజలకు వివరించారు. గుర్రంకొండ మండల ప్రెసిడెంట్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం జీఎస్టీ రేట్లు తగ్గించిందని తగ్గిన జిఎస్టి రేట్లను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, గుర్రంకొండ మండల తాసిల్దార్, ఎంపీడీవో, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే కేసులు



మైనర్లకు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తున్న డిఎస్‌పి మహేంద్ర

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రోడ్డు భద్రతను, ప్రజల ప్రాణాలను కాపాడే ఉద్దేశంతో జిల్లా పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు సబ్ డివిజన్‌లో మైనర్ల డ్రైవింగ్‌పై మూడు రోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మదనపల్లె డిఎస్‌పి ఎస్.మహేంద్ర పర్యవేక్షణలో 110 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 18 ఏళ్ల లోపు మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం, రాష్ డ్రైవింగ్, స్టంట్స్ చేయడం వంటి సంఘటనలు పెరిగడంతో పాటు వాహనాలలో సైలెన్సర్ ఆల్టరేషన్లు, బాడీ మాడిఫికేషన్లు వంటి అక్రమ మార్పులు చేసి, రోడ్లపై ప్రమాదకరంగా ప్రవర్తిస్తుండడంతో రోడ్డు ప్రమాదాలకు దారితీస్తోంది. ఈ నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగి, అమూల్యమైన ప్రాణనష్టం జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ఈ కఠిన చర్యలు తీసుకున్నారు. శుక్రవారం స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించిన మైనర్లను, వారి తల్లిదండ్రులను డిఎస్‌పి కార్యాలయానికి పిలిపించి, డిఎస్‌పిఎస్ మహేంద్ర ప్రత్యేక కౌన్సెలింగ్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ చేయడం మోటార్ వెహికిల్స్ యాక్ట్ ప్రకారం నేరమని పేర్కొన్నారు. మైనర్ వాహనం నడిపితే, ఆ వాహన యజమానులైన తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి భారీ జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ ఆల్టరేషన్లు చేసిన వారిపై కేసులు నమోదవుతాయని తెలిపారు. మైనర్లు ప్రమాదానికి కారకులైతే బీమా చెల్లదని చెప్పారు. ప్రమాదంలో నష్టపోయిన వారికి పరిహారం పొందే అవకాశం ఉండదని తెలిపారు. అనుభవం లేని రాష్ డ్రైవింగ్ వల్ల వాహనం నియంత్రణ తప్పి ప్రాణాంతక ప్రమాదాలు జరుగుతాయని పేర్కొన్నారు. మైనర్ల నిర్లక్ష్యం వల్ల డ్రైవర్ మాత్రమే కాకుండా, పాదచారులు, ఇతరులు కూడా బలవుతారని వివరించారు. చిన్న వయసులో జరిగే ప్రమాదాలు శాశ్వత దివ్యాంగత్వానికి లేదా ప్రాణ నష్టానికి దారితీస్తాయని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రుల నిర్లక్ష్యంగా పరిగణించబడుతుందని తెలిపారు. పిల్లలకు చట్టబద్ధమైన వయసు వచ్చే వరకూ వాహనాలు ఇవ్వకుండా కఠిన పర్యవేక్షణ వహించాలని సూచించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా వారి భవిష్యతును దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు కూడా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ, మహ్మద్ రఫీ, ఎస్‌ఐలు అన్సర్ బాష, రహీముల్లా, దిలీప్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బుద్ధుడికి అవమానంపై 14న ధర్నా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె రూరల్ మండలం అంకిశెట్టిపల్లి సమీపంలోని బుద్ధుని కొండపై, బుద్ధుని విగ్రహానికి ఇనుప కంచె వేసి, మూడు నెలలుగా బంధించి అవమానించడం, పూజలను నిషేధించడం, దుష్ప్రచారం చేయడం బౌద్ధుల ఆత్మగౌరవంపై దాడి చేయడమేనని, ఈ దుర్ఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని, 14న విజయవాడలో ధర్నా, నవంబర్ 26న చలో ఢిల్లీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భారతీయ అంబేద్కర్ సేన (బాస్) జాతీయ కన్వీనర్ పిటిఎం శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక బాస్ నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుద్ధునికొండపై ధ్యాన బుద్ధుడి విగ్రహం తల విరగ్గొట్టి, తల, మొండెం వేరు చేసిన దుర్ఘటనపై తాలూకా సిఐ కళా వెంకటరమణకు ఫిర్యాదు చేస్తే కులవివక్షతో పరిగణలోకి తీసుకోలేదన్నారు. సిఐ వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తే, ఆ సిఐ, తహశీల్దార్ కలిసి జిల్లా ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి, సున్నితమైన సమస్యను వివాదాస్పదం, జఠిలం చేసి, బౌద్ధ విశ్వాసులైన దళితుల్ని మూడు నెలలుగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అశోక విజయదశమి, అంబేద్కర్ ధమ్మ దీక్షా దినం సందర్భంగా బుద్ధునికొండపై పూజలు నిర్వహించుకొనేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చినా, సెక్షన్ 163 అమలులో ఉన్నందున బుద్ధునికొండ చుట్టూ ఐదు కిలోమీటర్ల వరకూ ఎవరూ సమావేశాలు వంటివి జరుపకూడదని, గుంపులుగా చేరకూడదని మాకు నోటీసులు ఇచ్చి, ప్రెస్‌నోట్ ద్వారా ప్రకటన చేశారని పేర్కొన్నారు. దేశవ్యాప్త ఆందోళనలకు బాస్ శ్రేణులు సిద్ధం కావాలని, బౌద్ధ సంఘాలను, అంబేద్కర్ సంఘాలను, దళిత, వామపక్ష, ప్రగతిశీల, ప్రజాసంఘాలను, అంబేద్కర్ వాద రాజకీయ పార్టీల మద్దతుతో ఢిల్లీలో ధర్నా చేపడుతామని స్పష్టం చేశారు. సమావేశంలో బాస్ నేతలు నీరుగట్టు రమణ, రెడ్డిప్రసాద్, రవి, తలారి కృష్ణ, మీసాల గంగులు, డేగాని రమణ పాల్గొన్నారు.

సురేంద్రరెడ్డి సేవలు పలువురికి ఆదర్శం

ప్రజాశక్తి-పీలేరు

విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు తాతగారి సురేంద్రరెడ్డి సేవలు పలువురికి ఆదర్శమని మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎపిఎండిసి మాజీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి తెలిపారు. సదుం మండలంలోని ఊటుపల్లికి చెందిన సురేంద్రరెడ్డి మృతి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ సురేంద్రరెడ్డి ఉపాధ్యాయుడిగా పనిచేసిన సమయంలో వేలమంది మంది విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. కార్యక్రమంలో సోమశేఖర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, రాజన్న, కృష్ణాంజనేయులు, గండబోయినపల్లి శీన, ప్రసాద్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

వీరభద్రయ్య సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-రాయచోటి

మాజీ మున్సిపల్ చైర్మన్ వీరభద్రయ్య మరవలేనవని టిడిపి నియోజకవర్గ నాయకులు మండిపల్లి లక్ష్మి ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. వీరభద్రయ్య 5వ వర్ధంతి సందర్భంగా మాధవరంలో శుక్రవారం లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి 200 మంది పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత వీరభద్రయ్య వడ్డెరుల అభివృద్ధికి చాలా కృషి చేశారన్నారు. రాయచోటి మున్సిపల్ మొట్టమెదటి చైర్మన్‌గా వీరభద్రయ్య పనిచేశారన్నారు. ఆయన హయాంలో రాయచోటి పట్టణం చాలా అభివృద్ధి చెందిందన్నారు. తెలుగుదేశం పార్టీ వృత్తి పరంగా వడ్డెర్లకు ఉన్న హక్కులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అన్ని రంగాల్లో వడ్డెరులకు సింహాభాగాన్ని కల్పిస్తామన్నారు. అనంతరం దివంగత వీరభద్రయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, న్యాయవాదులు టి.ఈశ్వర్, నాగముని, నాగార్జున, మార్కెట్ యార్డు కమిటీ సభ్యులు మారుతి, పెమ్మాడపల్లె సర్పంచ్ వాసు, రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి ఆర్‌ఎంఒ డాక్టర్ బండారు కిరణ్ కుమార్, డాక్టర్ రమేష్ రాజు, డాక్టర్ రామరాజు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి -రాయచోటి అర్బన్

కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 5వ తేదీ విజయవాడ బాలోత్సవ భవన్‌లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంను విజయ వంతం చేయాలని పలు కాంట్రాక్ట్ విద్యుత్ వర్కర్స్ యూనియన్ల నేతలు ఎ.వి.రమణ, ఖాదర్‌బాషా, రెడ్డప్ప నాయుడు, సుబ్రమణ్యం రాజు, శ్రీనివాసరెడ్డి, నగేష్ గౌడ్, బాల కృష్ణ, హేమ, నారాయణ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ పరిధిలోని పలుకార్మిక సంఘాలు ఆందోళన కార్యక్రమాలు చెబుతున్నాయన్నారు.



కలకడ : గాంధీజీ చిత్రపటానికి నివాళులరిస్తున్న ఎంపిపి, అధికారులు


ఘనంగా మహాత్మాగాంధీ జయంతి

ప్రజాశక్తి-కలకడ

మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రమైన కలకడలో ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి శ్రీదేవి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం పిపి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలకనుగుణంగా స్థానిక ప్రభు త్వాలు ఏర్పాటు చేశారని, వీటిని ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. కార్యక్ర మంలో డిప్యూటీ ఎంపిడిఒ, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ ముబారక్‌అలీ, కో-ఆప్షన్ సభ్యులు ఇనయతుల్లా, టౌన్ ఇన్‌ఛార్జి వై.జిలానిబాషా, బూత్ కమిటీ కన్వీనర్ జాఫర్ హుస్సేన్, ఇర్ఫాన్‌బాషా, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది సాయి, నవీన్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** స్థానిక మూడు రోడ్ల కూడలిలో లక్కిరెడ్డిపల్లి డిసిసిబి మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారత స్వతంత్ర ఉద్య మంలో మహాత్మాగాంధీ శాంతి,అ అహింస నినాదంతో తెల్లవారిని తరిమికొట్టి గ్రామ స్వరాజ్యం తీసుకవచ్చారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ ఎండి షఫీనాయక్ ఆంధ్ర ప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి, డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ రాజశేఖర్, మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రమేష్‌బాబు

ప్రజాశక్తి-కలికిరి



కలికిరి మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా విశ్రాంత ఉపాధ్యాయులు బైరిశెట్టి రమేష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఆర్యవైశ్యు లంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కలికిరి పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు బైరిశెట్టి రమేష్‌బాబును, గౌరవాధ్యక్షులుగా సూర్య నారాయణ గుప్తా, ఉపాధ్యక్షులుగా కలకడ కె.ప్రసాద్, ఎం. సుదర్శన్ బాబు ఎన్నికయ్యారు. జనరల్ సెక్రెటరీగా కె.పాండురంగయ్యశెట్టి, డి.ప్రశాంత్ సంయుక్తంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా కె.మోహన్, కన్వీనర్‌గా జి.ఆంజనేయులుగుప్తా ఎన్నికయ్యారు. కార్య నిర్వాహక సభ్యులుగా ఎన్.నాగ రాజు, జి.రంజిత్, మేడికుర్తి బి.వెంకటేష్, విఎల్ నరసింహులు, యం. రామ్ కుమార్, జి.శ్రీనివాసులు, బి.వెంకటేష్‌బాబు, కలకడ వి.రవికుమార్, బి.ప్రదీప్, జయకుమార్, పణి కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బైరిశెట్టి రమేష్‌బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, అందరూ కలసికట్టుగా సంఘం అభివృద్ధికి సహకరించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక పట్టణంలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఇఇ గంగాధరం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గాంధీరోడ్డు, నెహ్రూ బజారు, ఈశ్వరమ్మ కాలనీ, ఎన్‌విఆర్ లేఅవుట్, నిమ్మనపల్లి రోడ్డు, కమ్మగడ్డ వీధి, రోజా ఫ్లాట్స్, బర్మా రోడ్డు, శేష్ మహల్ ఏరియా, చిత్తూరు బస్టాండ్, పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు. **బి.కొత్తకోట :** విద్యుత్ శాఖ ఎఇ ముజీబ్ మాట్లాడుతూ 33/11కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న కారణంగా బి.కొత్తకోట టౌన్, మండలం పరిధిలోని పలు గ్రా మాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. రైతులు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమన్నారు. సబ్ స్టేషన్‌లో మరమ్మతుల రీత్యా మూడు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకుని సహకరించాలని కోరారు.

ఎంపీని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-రామాపురం

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని మండలానికి చెందిన రాష్ట్రయువజన విభాగం కార్యదర్శి సూరం వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. ఏపి లిక్కర్ స్కాం కేసులో బెయిల్‌పై విడుదలైన ఎంపీని తిరుపతిలోని ఆయన నివాసంలో కలిసినట్లు తెలిపారు. త్వరలో ఆయన కడిగిన ముత్యంలా కేసుల నుంచి విముక్తి పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీని కలిసిన వారిలో జిల్లా ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు సగినాల శివ శంకర్, మండల యువజన విభాగం నాయకులు దువ్వూరి ఆంజనేయులు, వేంపల్లిబాషా, ఆంజనేయులు, చిట్టూరు ఓబులేసు పాల్గొన్నారు.

ఎంపిడిఒగా పట్నాయక్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపిడిఒ బాపూజీ పట్నాయక్

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాపూజీ పట్నాయక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎంపిడిఒ ఓబుల్‌రెడ్డి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కార్యాలయ ఏఓగా ఉన్న ధామోదర్‌రావు ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా అదనపు బాధ్య తలు నిర్వర్తిస్తున్నారు. ఆయన స్థానంలో రాయచోటిలో ఇఫి ఆర్‌డిగా పని చేస్తున్న బాపూజీ పట్నాయక్ ఎంపి డిఒగా తంబళ్లపల్లెకు వచ్చా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

దశాబ్దాల సమస్య పరిష్కారానికి శ్రీకారం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

స్థానిక పట్టణంలో గుంజన ఏటి రక్షణ గోడ పనులను కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. క్లాస్ వన్ కాంట్రాక్టర్ పాటూరి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ ఎన్ని కల ముందు ఇచ్చిన మాట ప్రకారం సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సకారంతో రైల్వే కోడూరులో గుంజన ఏటి పరివాహక ప్రాంతంలో ప్రతి ఏడాది వర్షాకాలంలో వరదలతో కోతకు గురై ఇండ్లు కోల్పోతున్న పేద ప్రజలకు రక్షణగోడ నిర్మాణం ఎంతో ఊరటనిస్తుందన్నారు. రూ.32.7 కోట్ల నిధులతో దశా బ్దాల సమస్యకు రక్షణ గోడ పనులతో పరిష్కారమవుతాయని చెప్పారు. గత ప్రభు త్వంలో రక్షణ గోడ పనులకు కేవలం భూమిపూజతో సరిపెట్టారని కూటమి ప్రభు త్వం అలా కాదని భూమి పూజతో పాటు పనులు కూడా పూర్తి చేసి చూపి స్తామని పేర్కొన్నారు. రక్షణ గోడ పనులకు భూమి పూజ చేయడంతో నర సరా వుపేట శాంతినగర్ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఇరిగే షన్ శాఖ డిఇ వినోద్, రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నర సింహప్రసాద్, ఓబయ్య నాయుడు, పి.ప్రసాద్ నాయుడు, హేమరాజ్, పోతు రాజు నవీన్, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి విజయ్‌కుమార్‌రెడ్డి, తాతం శెట్టి నాగేంద్ర, కట్టా బాలాజీ, పిసిఎన్ బ్రదర్స్, మైసూరువారిపల్లె సర్పంచి కారుమంచి సంయుక్త, కంచిరాజు రామరాజు, మాజీ సర్పంచ్ పుష్పలత, కూటమి నాయకులు పాల్గొన్నారు.



గుంజన ఏటి రక్షణ గోడ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, రూపానందరెడ్డి

జిఎస్‌టి తగ్గింపు రైతులకు లాభదాయకం



రామాపురం : జిఎస్‌టిపై అవగాహన కల్పిస్తున్న రమేష్‌రెడ్డి, అధికారులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్‌టితో రైతులకు ఎంత లాభ దాయత్తుకుని ప్రభుత్వ విప్ ఆరవశ్రీధర్ పేర్కొన్నారు. ఎడిఎస్ మణి ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ జిఎస్‌టి 2.0 ట్రాక్టర్ ర్యాలీలో ఎమ్మెల్యే శ్రీధర్, సాయివికాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పి.వరలక్ష్మి హాజరయ్యారు. వ్యవసాయ శాఖ తరపున ఎరువులు సూక్ష్మధాతు పోషకాలు స్టాల్ రూపంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే డ్రిప్పు పరికరాలు, పశుసంవర్ధక శాఖ వారి స్టాల్స్‌ను పరిశీలించి జి ఎస్‌టి తగ్గుదల వివరణ అడిగి తెలుసుకున్నారు. డ్రిప్పు పరికరాలపై సరాసరి రూ.20వేలు, మిల్క్ ప్రొడక్ట్స్, బీమా, కొన్ని ప్రత్యేకమైన సూక్ష్మధాత పోషకాలపై 12 శాతం నుంచి 5శాతం ఐదు శాతం జిఎస్‌టి తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో మైసూరువారిపల్లి సర్పంచ్ సంయుక్త, తాతంశెట్టి నాగేంద్ర, సింగల్ విండో ప్రెసిడెంట్ కృష్ణంరాజు, జయప్రకాష్‌వర్మ, ఆదర్శరైతు వెంకటరామరాజు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు,రైతులు పాల్గొన్నారు. **కలికిరి:** జిఎస్‌టి ఫలాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి హేమలత పేర్కొన్నారు. మండలంలో రైతు సేవా కేంద్రంలో సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎ డిఒ భానుమూర్తిరావు, డిప్యూటీ ఎంపిడిఒ రియాజ్‌అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లు, డ్రిప్ పరికరాలు, బయో పేస్ట్ స్టేట్స్, సూక్ష్మ పోషక ఎరువులను ప్రదర్శనగా ఉం చారు. జిఎస్‌టి తగ్గుదలపై ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ధరల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వం అన్ని వస్తువులపై జిఎస్‌టి తగ్గించారని, దానివలన నిత్యవసర, వ్యవసాయ, వివిధ రకాల వస్తువులు పైన ధరలు తగ్గి ప్రజలకు ఉపశమనం లభిస్తుంబదన్నారు. కలికిరి-4 రైతు సేవ కేంద్రానికి సంబంధించిన ర్యాలీలో వాల్మీకిపురం వ్యవసాయశాఖ ఎడిఎ నాగప్రసాద్, సర్పంచ్ ఎల్లయ్య, మహేంద్ర ట్రాక్టర్స్ ఎంప్లాయ్ ఆనంద్ పాల్గొన్నారు. **రామాపురం :** కేంద్ర, రాష్ట్రంలో ఉన్న ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం రైతుల అను కూల ప్రభుత్వాలని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మదిరేవుల రమేష్‌రెడ్డి పేర్కొ న్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గతంలో ఉన్న 12శాతం జిఎస్‌టిని 5శాతానికి తగించిందన్నారు. కార్యక్రమంలో ఉద్యానవనశాఖ అధి కారి సింధూరి, ఎఇఒ కవిత, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. **మదనపల్లె :** స్థానిక ఎపిఐఐసి కార్యాల యంలో జిఎస్‌టి తగ్గుదలపై ప్రత్యేక కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో ఏపిఐఐసి డైరెక్టర్ మైఫోర్స్ మహేష్, జిల్లా ఇండస్ట్రీస్ ఆఫీసర్ కృష్ణకి షోర్, జిఎస్‌టి కమిషనర్ చిరంజీవి, డిప్యూటీ జిఎస్‌టి కమిషనర్ సునీతమ్మ, జిఎస్‌టిఒ శివయ్య, ఇండ స్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ శంకరప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లా డుతూ 99 శాతం వస్తువులు, సేవలు పన్ను రహితంగా లేక 5శాతం స్లాబుల్లోకి రావడం ప్రజలకు లాభదాయకమన్నారు.


రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ ఇక్బాల్, తిమ్మారెడ్డి



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఇక్బాల్

ప్రజాశక్తి-కలికిరి

వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ముస్లిం మైనారిటీ రాష్ట్ర మాజీ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంద ర్భంగా పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు మహల్‌లోని ఇక్బాల్ కార్యాలయంలో, నల్లారి తిమ్మారెడ్డి స్వగృహం నగిరిపల్లెలో వైసిపి కుటుం బ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలవాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గంలో పదవి ఇవ్వడంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లి కార్జున, మండల ఉపాధ్యక్షులు వేంపల్లి బావాజీ, మైనార్టీ నాయకులు వేంపల్లి ఫయాజ్, వాలంటీర్ విభాగం అధ్యక్షులు జాకీర్, వార్డ్ మెంబర్ సయ్యద్, దూదేకుల సంఘం అధ్యక్షులు నజీర్ పాల్గొన్నారు.



ఇక్బాల్, నల్లారి తిమ్మారెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

కోడూరు-చిట్వేలి డబుల్ రోడ్డు పనులు పరిశీలన



రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, రూపానందరెడ్డి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

కోడూరు-చిట్వేలి మధ్య డబుల్ రోడ్డు పనులను శుక్రవారం కుడా చైర్మన్, టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా సాయివికాస్‌రెడ్డి పరిశీలించారు. సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ చిట్వేలి, కోడూరు వాసుల కొన్ని దశాబ్దాల తీరని కల సాకారం కాబోతోందన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన రోడ్డు వసతి అందించడం కూటమి ముఖ్య లక్ష్యమని క్రమంగా అన్ని రహదారి పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడానికి నిరంతరంగా కృషి చేస్తు న్నామన్నారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత లోపం లేకుండా పను లను సక్రమంగా నిర్వహించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్ర మంలో ఆర్‌అండ్‌బి డిఇ జయప్రకాష్, కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ శ్రీనివాసులురెడ్డి, సుకుమార్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా విజయదశమి వేడుకలు

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని శరన్నవరాత్రుల సందర్భంగా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. వారిని ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, వైస్ ఎంపిపి అనుదీప్ జయసింహ, మహిళా మండలి అధ్యక్షురాలు పల్లె మాధవి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, బూసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కశిరెడ్డి గంగిరెడ్డి, సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో జమ్మి దర్శనానికి ఆలయం నుండి శ్రీకృష్ణ గీతా మందిరం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి అనుదీప్ జయసింహ, తుమ్మల శ్రీధర్ గౌడ్, నవాబ్, సోమిశెట్టి ప్రభాకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** మండల పరిధిలో ప్రజలు, మహిళలు దసరా వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు అయిన గురువారం మండలంలోని అమ్మవారి ఆలయాల వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి దసరా వేడు కలను ఘనంగా జరుపుకున్నారు. పెద్దమాదిగపల్లిలోని మాతమ్మతల్లి ఆలయంలో తొమ్మిది రోజులపాటు మాతమ్మ తల్లి వివిధ రూపాలలో దర్శనం ఇచ్చారు. బాలినాయనపల్లెలోని చౌడేశ్వరిదేవి, వింకోజీగారిపల్లిలోని బోయ కొండ గంగమ్మ, అగ్రహారంలోని జలగంగమ్మ ఆలయాలల్లో నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మండల అభివృద్ధికి సహకరించాలి : ఎంపిపి

ప్రజాశక్తి - నందలూరు : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపిపి మేడా విజయ భాస్కర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయ సభా భవ నంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య, ఉపాధి, డ్వాక్రా, పంచాయతీరాజ్, విద్యుత్, వ్యవ సాయ సమస్యల గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి చర్చించారు. అధికారులు తమ పరిధిలోని ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు తీర్మానం ఇవ్వకపోవడంతో ఇతర పంచా యతీలలో ఆ పనులను చేపట్టవలసి వస్తుంది, గ్రామ సభలకు ఎంపిటిసిలకు ఆహ్వానం లేదని ఎంపిటిసిలు పంచాయతీ సెక్రెటరీని ప్రశ్నించారు. సీజనల్ వ్యాధులు ప్రబలు దృష్ట్యా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపిపి అధికారులను ఆదేశిం చారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పారిశుధ్య నివారణకు కృషి చేయాలన్నారు. అభివృద్ధి పనులకు సర్పంచ్, సెక్రటరీ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రాధా కృష్ణన్,తహశీల్దార్ అమరేశ్వరి,సర్పంచులు,అధికారులు పాల్గొన్నారు.

గ్యారేజీ కార్మికులతోనే 'స్త్రీశక్తి' దిగ్విజయం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్



చెంగల్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న కార్మికులు

స్త్రీశక్తి పథకం దిగ్విజయంగా కొనసాగు తుందం టే దానికి కారణం గ్యారేజీ కార్మి కులేనని విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీర్ టి. చెంగల్‌రెడ్డి అన్నారు. శు క్రవారం ఆయన రాయచోటి డిపోకు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు అసెంబ్లీ సమా వేశంలో ఆర్‌టిసి కార్మికుల కృషి వల్ల స్త్రీశక్తి పథకం దిగ్విజయంగా నెరవే రుతుందని తెలిపార న్నారు. కావున గ్యారేజీ కార్మికులు జీరో బ్రేక్ డౌన్ ఉండేలాగా చూసుకోవాలని వాటికి కావాల్సిన పనిముట్లను అందిస్తామని అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న రాయచోటి ఆర్‌టిసి డిపోను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లి రాష్ట్రంలోనే ఆదర్శ డిపోగా తీర్చిదిద్దాలని సూచిం చారు. అనంతరం గ్యారేజీలో పనిచేస్తున్న వాషింగ్, స్లీపింగ్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను అభినందించారు. డిపోను సందర్శించడానికి వచ్చిన ఆయన ఇన్‌ఛార్జి డిపో మేనేజర్ మహేశ్వర్ రెడ్డి పుష్ప గుచ్ఛంతో స్వాగతించారు. కార్యక్రమంలో డిపో ఎంఎఫ్, గ్యారేజీ కార్మికులు పాల్గొన్నారు.



పెద్దమాలపల్లిలో వెలగని వీధి దీపాలు

అంధకారంలో అరవీడు పెద్దమాలపల్లి

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని అరవీడు పంచాయతీ పెద్ద మాలపల్లి దళితవాడలో 15 కుటుంబాల దళితులు జీవనం కొనసాగిస్తున్నారు. మూడు వీధులు 9 విద్యు త్ స్తంభాలు ఉన్నాయని, ఒక్క విద్యుత్ స్తంభానికి కూడా విద్యుత్ బల్బు కూడా వెల గడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అంధకారంలోనే జీవిస్తు న్నామని, చుట్టు పక్కలంతా పొలాలు, అటవీ ప్రాంతం కావడంతో రాత్రి వేళల్లో విషపురుగుల సంచరిస్తుంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ మంతా చిమ్మ చీకటితో నిండుకున్నా పట్టించుకునే వారే లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా స్వామ్యంలో దళితులకు అందాల్సిన సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధకారులపై ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెద్దమాలపల్లిలో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'డిజిటల్ బుక్'తో కార్యకర్తలకు భరోసా

ప్రజాశక్తి-కలికిరి

డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను వైసిపి నాయకులు, కార్యకర్తలు, సద్వినియోగం చేసుకోవాలని వైసిపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్, నల్లారి తిమ్మారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరిగే అన్యా యాలకు, అక్రమాలకు గురవుతున్న వైసిపి నాయకులు, కార్యకర్తల కోసం మాజీ సిఎం వై.ఎస్.జగన్ ప్రత్యేకంగా రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను కలికిరి మండల కన్వీనర్ చింతల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటి నుంచి సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ రెడ్ బుక్కులో పేర్లు నమోదు చేసుకుని స్థానిక టిడిపి ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి వైసిపి నాయకులు, కార్యకర్తలపై ఆకారణంగా కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకారణంగా వేదిం పులకు గురిచేసిన టిడిపి నాయకుల పేర్లను డిజిటల్‌బుక్‌లో నమోదు చేయాలని, వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే న్యాయపరంగా శిక్షిస్తార న్నారు. కార్యక్రమంలో ఎస్‌టిడి హరి, మాసూమ్ రఫీ, మండల నాయకులు రత్నశేఖర్ రెడ్డి, మధురెడ్డి, శివాజీ, హనీఫ్, రియాజ్, అహ్మద్, ముని రామయ్య, ధనుంజయ, ద్వారకనాథరెడ్డి, రఘు, అశోక్, ఇస్తియాక్, శామ్యూల్, కలికిరి మండల సోషల్ మీడియా అధ్యక్షుడు భానుప్రకాష్ పాల్గొన్నారు. **పీలేరు:** పీలేరులో వైసిపి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆ పార్టీ శ్రేణులు ఆవిష్క రించారు. మండల పార్టీ కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకుడు సుంకర చక్రధర్, మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకుడు షేక్ షాకీర్ బాష, మహిళా నాయకురాలు మహితాఆనంద్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులు, కార్య కర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. డిజిటల్ బుక్ కార్యకర్తలకు భరోసా, ప్రతి అన్యాయానికి సాక్ష్యం, భవిష్యత్తులో న్యాయం సాధించ డానికి ఆధామన్నారు. ఎక్కడైనా పోలీసులు లేదా ఇతర పార్టీ నేతలు వేధిస్తే వెంటనే ఫిర్యాదు నమోదు చేయవచ్చని, ఫోటోలు, వీడియోలు, ఇతర ఆధారాలను నేరుగా అప్లోడ్ చేయవచ్చన్నారు.ఎవరూ కూడా తాము ఒంటరిగా ఉన్నామని అనుకోవద్దని, పార్టీ మొత్తం వెనుక నిలబడి ఉందన్న సంకేతాన్ని ఇస్తుందన్నారు. మన వెనుక మన నాయకుడు జగనన్న ఉన్నాడని, ప్రతి అనా ్యయం ఇకపై డిజిటల్ రికార్డు అవుతుందని, ప్రజల హక్కుల కోసం, కార్యకర్తల రక్షణ కోసం వైసిపి ఎప్పటికీ పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు.



పీలేరు : డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

క్రైం కార్నర్

లారీ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

లారీ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి మద నపల్లె మండలంలో జరిగింది. తాలుకా పోలీసుల కథనం మేరకు.. పుంగ నూరు కు చెందిన ముని లక్ష్మమ్మ(50) అలియాస్ చిన్న పాప సొంత పనిపై మండల పరిధి లోని వలసపల్లె దగ్గరున్న కాలనీకి బయల్దేరింది. పుంగనూరు రోడ్డులోని గ్రీన్ వ్యాలీ స్కూల్ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో అటుగా వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమా దంలో తీవ్రంగా గాయపడిన లక్ష్మమ్మ అక్కడికక్కడే మృ తి చెందింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరి శీలిం చి, పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్ప త్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

వృద్ధుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కుటుంబ సమస్యలతో వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శు క్రవారం మండలంలో జరిగింది. తాలూకా సిఐ కళా వెంకట్రమణ కథనం మేరకు.. కొత్తపల్లి పంచాయతీ, రంగారెడ్డికాలనీ చెందిన నర్సింహులు(69) గత కొంత కాల ంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పలు ఆసుపత్రులలో చూపించిన వ్యా ధి నయం కాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మ హ త్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యు లు బాధి తున్ని వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందించినా పరిస్థితి విషమించడంతో మృతి చెం దాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కుటుంబ సమస్యలతో ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కలకడ మండలం, మొరమ్మీద పల్లెకు చెందిన రెడ్డిశేఖర్‌నాయుడు గత కొన్నేళ్ల క్రితం కుటుంబంతో సహా మదనపల్లెకు వలస వచ్చాడు. అద్దె ఇంట్లో ఉంటూ, ఓ హోటల్‌లో పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కుటుంబంలో నెలకొన్న సమస్యలతో విసిగిపోయి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. ఈ క్రమంలో స్థానిక కదిరి రోడ్డులోని బ్రహ్మంగారిమఠం వద్ద ఉన్న ఓ సెల్ టవర్‌ను ఎక్కి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. సమాచారం అందుకున్న రెండో పట్టణ పోలీసులు అక్కడికి చేరుకొని బాధితుడి ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యు లను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.

ఆర్‌టిసి బస్సు, బైక్ ఢీ

- ద్విచక్ర వాహనదారుడికి గాయాలు

ప్రజాశక్తి-సుండుపల్లి : మండల పరిధిలోని మడితాడు వంక వద్ద రోడ్డు ఆర్‌టిసి బస్సు, బైక్ ఢీ కొనడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..రాయవరం నుంచి రాయచోటికి వెళుతున్న ఆర్టీసీ బస్సు, మడితాడు నుంచి రాయ వరం వైపు వెళుతున్న ద్విచక్ర వాహనదారుడు..రెండు ఎదురె దురుగా ఢీకొన ్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మడితాడు గ్రామం చంద్రా జుగారిపల్లికి చెందిన సుధాకర్‌గా గాయపడినట్లు తెలిపారు. బాధితుడిని స్థానిక ప్రజలు ఆస్పత్రికి తరలిం చారన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి విచారణ చేపట్టారు.